# ఎన్నికల వేళ..ఆగం కావద్దు

### ఓట్లు అడిగే హక్కు బీఆర్ఎస్‌కే ఉంది

### మెట్టుగూడలో నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పద్మారావు

అడ్డగుట్ట, నవంబర్ 14 : ప్రజల ఇబ్బందులు తీర్చిన వారికే ఓట్లు అడిగే హక్కు ఉందని డిప్యూటీ స్పీకర్, సికింద్రాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి తీగుళ్ల పద్మారావు గౌడ్ అన్నారు. మంగళవారం మెట్టుగూడ డివిజన్ పరిధిలో స్థానిక కార్పొరేటర్ రాసూరి సునీతతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్‌లోని లంబాడీ బస్తీ, విజయపురి కాలనీ, వైట్ హౌస్, రైల్వే కాలనీ, ఆయిల్ డిపో, మెట్టుగూడ ప్రాంతాల్లో ఇంటింటికీ తిరుగుతూ ప్రజలను ఓటు అభ్యర్థించారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ.. పేదలకు ఉపకరించే కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, రైతుబంధు, దళితబంధు, బీసీ బంధు, ఆసరా పింఛన్‌లతో పాటు వివిధ రకాల సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని ఆయన తెలిపారు. సీఎం కేసీఆర్ విధానాలే తెలంగాణ రాష్ట్రానికి శ్రీరామరక్షాగా నిలుస్తాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతాశోభన్ రెడ్డి, కార్పొరేటర్లు సామల హేమ, లింగాని ప్రసన్న లక్ష్మి, శైలజ, బీఆర్ఎస్ యువ నాయకులు కిషోర్ గౌడ్, రామేశ్వర్ గౌడ్, కిరణ్‌గౌడ్, త్రినేత్ర గౌడ్, బీఆర్ఎస్ పార్టీ నగర సంయుక్త కార్యదర్శి గుండవేణి రాజేష్ గౌడ్(పెద్దన్న), ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్‌లో చేరిన రజక సంఘం నాయకులు, యువకులు**

మెట్టుగూడకు చెందిన రజక సంఘం నాయకులు, యువకులు పద్మారావు గౌడ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రతి వర్గం, ప్రాంతం నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరేవారి సంఖ్య పెరుగుతుందని పద్మారావు తెలిపారు.



ప్రజలకు నమస్కారం చేస్తున్న పద్మారావు గౌడ్, ఉప మేయర్ మోతె శ్రీలతాశోభన్ రెడ్డి.



ప్రచారానికి ముందు వినాయకుడి దేవాలయంలో పూజల అనంతరం పద్మారావును ఆశీర్వదిస్తున్న దృశ్యం



విజయపురి కాలనీలో బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న పద్మారావు



ప్రచారంలో భాగంగా చిన్నారులు, మహిళలతో పద్మారావు గౌడ్



మెడికల్ షాపు నిర్వాహకుడికి కరచలనం చేసి ఓటు అడుగుతున్న పద్మారావు




వృద్ధుడికి నమస్కరించి ఓట్లు అడుగుతున్న పద్మారావు



పద్మారావుకు మంగళహారతి ఇస్తున్న మహిళలు

## పద్మారావుకు పలు సంఘాల మద్దతు

సికింద్రాబాద్,నవంబర్14:సికింద్రాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావుగౌడ్‌కు తెలంగాణ మొండిబండ కుల సంఘం సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ మేరకు సంఘ రాష్ట్ర అధ్యక్షుడు శంకర్ పద్మారావు గౌడ్‌కు మద్దతు ప్రకటించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సుమారు ఐదు లక్షల మంది మొండి బండ కులస్థుల అభివృద్ధి, అభ్యున్నతికి తనవంతు కృషి చేస్తానని పద్మారావు గౌడ్ వారికీ హామీ ఇచ్చినట్లు శంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ నాయకులు రామేశ్వర్ గౌడ్, కిశోర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



పద్మారావుగౌడ్‌కు మద్దతు ప్రకటిస్తున్న తెలంగాణ మొండిబండ కుల సంఘం నేతలు

## పోలింగ్ కేంద్రాలు పరిశీలన



చిలకలగూడ విద్యావిహార్ హైస్కూల్‌లో ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎన్నికల అధికారులు

సికింద్రాబాద్,నవంబర్14: సికింద్రాబాద్ నియోజకవర్గానికి సంబంధించి సమస్యాత్మకంగా ఉన్న పోలింగ్ కేంద్రాలను జనరల్ అబ్జర్వర్ , ఐఏఎస్ అధికారి బి గాయత్రి కృష్ణన్ సందర్శించారు. ఇందులో భాగంగా ఇక్కడ పోలింగ్ కేంద్రాల నిర్వహణ ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకున్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎల్లారెడ్డి సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాలను జనరల్ అబ్జర్వర్‌కు వివరించారు.పోలింగ్ కేంద్రాల్లో సదుపాయాలు, వాటి నిర్వహణ ఎప్పుడు ఆర్ఓ పరిధిలోకి తీసుకుంటున్నారనే విషయాలను అబ్జర్వర్ తెలుసుకున్నారు.దాంతో పాటు నియోజకవర్గ పరిధిలో మోడల్ కేంద్రాలను కూడా పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ఓలు డిప్యూటీ కమిషనర్ సుధాంష్,పాండునాయక్,హేమలత,భుజేందర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## రేపటి నుంచి శ్రీ అయ్యప్పస్వామి మండల పూజలు

బంజారాహిల్స్: శ్రీనగర్ కాలనీలోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయం ఆవరణలో కొలువుదీరిన శ్రీ అయ్యప్పస్వామి ఆలయంలో మండల పూజా మహోత్సవాలు ఈనెల 16 నుంచి డిసెంబర్ 27వరకు కనుల పండువగా నిర్వహించనున్నామని ఆల య ఈవో లావణ్య, పాలకమండలి చైర్మన్ సీహెచ్.రామయ్య తెలిపారు.

## డిగ్రీ కోర్సుల పరీక్షా ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ, నవంబర్ 14: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని అన్ని డిగ్రీ కోర్సుల పరీక్షా ఫీజును స్వీకరించనున్నట్లు కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. బీఏ, బీకామ్, బీఎస్సీ, బీబీఏ, బీఎస్‌డబ్ల్యూ తదితర కోర్సుల మొదటి సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షా ఫీజును వచ్చే నెల 4లోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించాలని చెప్పారు. రూ.500 అపరాధ రుసుముతో 11 వరకు చెల్లించవచ్చన్నారు. ఈ పరీక్షలను వచ్చే నెలలో నిర్వహిస్తామని పేర్కొన్నారు. పరీక్షా తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామన్నారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

## ఎంబీఏ కోర్సుల పరీక్షా ఫలితాల విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ, నవంబర్ 14: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఎంబీఏ కోర్సుల పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఎంబీఏ (ఈవినింగ్), ఎంబీఏ (టెక్నాలజీ మేనేజ్‌మెంట్) కోర్సుల సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.

## రీవాల్యుయేషన్‌కు దరఖాస్తుల ఆహ్వానం

ఉస్మానియా యూనివర్సిటీ, నవంబర్ 14: ఉస్మానియా యూనివర్సిటీ దూరవిద్యా కేంద్రమైన ప్రొఫెసర్ జి.రాంరెడ్డి సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ (పీజీఆర్ఆర్‌సీడీఈ) ద్వారా అందించే ఎంసీఏ పరీక్షా ఫలితాల రీవాల్యుయేషన్‌కు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఎంసీఏ రెండో సెమిస్టర్ మెయిన్ పరీక్షా ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామని, ఫలితాలను తమ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. మార్కు మెమోలను సంబంధిత కళాశాల నుంచి మూడు వారాల తరువాత పొందవచ్చని పేర్కొన్నారు. ఈ ఫలితాల రీవాల్యుయేషన్‌కు ఒక్కో పేపర్‌కు రూ.800 చొప్పున చెల్లించి ఈ నెల 20వ తేదీలోగా టీఎస్ ఆన్‌లైన్ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

రూ.200 అపరాధ రుసుముతో 22వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. జవాబు పత్రాల నకలు పొందగోరేవారు ఒక్కో పేపర్‌కు రూ.1000 చొప్పున చెల్లించి.. ఈ నెల 20వ తేదీ వరకు, రూ.200 అపరాధ రుసుముతో 22వ తేదీ వరకు తమ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చని సూచించారు.

**IN THE COURT OF THE HON'BLE IADDL. SENIOR CIVIL JUDGE, AT: HANUMAKONDA**

I.A.No. 262 OF 2023
IN
O.S. NO. 126 OF 2000
(Under 0.21 R.32C.P.C.)

Between:
Annamaneni Ramkishan Rao ...Petitioner/ Plaintiff
AND
Annamaneni Venkateshwarlu & Others ...Respondents / Defendants

Please take notice that in I.A. No. 262 of 2023 in O.S. No. 126 of 2000 the above Hon'ble Court was pleased to order Court Notices on you, i.e. 14. Akula Madhavi, W/o. Sri A. Satyanarayana, Aged 43 Years, Occ: Household, R/o. H.No. 1-3-410, Kawadiguda, Secunderabad. ...Respondent/Defendant No. 42

You are directed to appear before the above Hon'ble Court on 8-12-2023 at 10.30 am either in person or through your Counsel to answer the questions posed by the Hon'ble Court.

My client, Sri Annamaneni Ramkishan Rao, S/o.Balaraju, Age: 73 years, Occ: Retd. Private Employee, R/o. House No. 1-7-1560, Hanamkonda, Warangal District had moved the above Hon'ble Court with I.A. No. 262 of 2023 in O.S. No. 126 of 2000 and sought to restore the physical possession and also for final Decree for which the persent case is posted to 8-12-2023.

For any clarifications, you may call or contact:
**GOPALA KRISHNA KALANIDHI, B. JOHN DINAKAR,** Advocates
H.No.3-11-6/A, 1st Floor, Shashank Avenue, Gokhale Nagar, Ramanthapur, Greater Hyderabad-500013.
Mobile:9849014406, Ph.No.040-27406688